epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




TELANGANA
RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 33 | 12-04-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

## ఉత్తరాదిలో ఎంపి సీట్లు పెంచుకునే కుట్ర

## పూలే జయంతి ఉత్సవాల్లో భట్టి



2 లో..

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్య వాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు .



## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది.

2



## వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు

వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు.

2

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

### సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు

**జగిత్యాల,**

జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో



తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.



## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

2

అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి

సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు

మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

### మరోమారు హెచ్చరించిన ట్రంప్





## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

### మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం

### బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడిం చారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు.

2

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే



2

### కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు

### అనేక హామీలతో డబ్బా

### నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

### ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.



## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

వార్త 2లో

## పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన

సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



వార్త 3లో

# దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

## ఉత్తరాదిలో ఎంపి సీట్లు పెంచుకునే కుట్ర

## పూలే జయంతి ఉత్సవాల్లో భట్టి

హైదాబాద్, అక్షరకలం ప్రతినిధి

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.



## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

### భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత

సంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు, ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. హైడ్రా చేపట్టిన ఈ భారీ ఆపరేషన్ వల్ల వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగారు.

## వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు

### పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

### మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం

### బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళు ్లగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

### అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి

### సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు

### మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు

ములుగు, అక్షరకలం ప్రతినిధి

మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు.శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

### మరోమారు హెచ్చరించిన ట్రంప్

న్యూయార్క్, అక్షరకలం ప్రతినిధి

ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నరలు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## గజ్వేల్ రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి

సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి

గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీలకమైనదని..నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. శనివారం గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు. రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు.

## ఎప్పుడు ఎన్నికలొచ్చినా. .అవి కెసిఆర్ ఎన్నికలే

### కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు

### అనేక హామీలతో డబ్బా

### నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

### ఇబ్రహీంపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్

హైదరాబాద్,

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెళ్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

### విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం

### అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ

### కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళు లర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు.

## పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

### సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన

### సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, అక్షరకలం ప్రతినిధి

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మహిళల ఆర్థిక స్వాలంభనకు స్వయం ఉపాధి కీలకం..

### మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలన్నదే లక్ష్యం..

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,

:ప్రమహిళల ఆర్థిక స్వాలంభన సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు కీలక పాత్ర వహిస్తాయని రైజ్ సెంటర్ ద్వారా మహిళలకు చేతి వృత్తులపై శిక్షణ ఉపాధి అవకాశాలపై వర్క్‌షాప్‌లను నిర్వహించి ప్రతి మహిళాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిదేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గుంటుపల్లిలో ఏర్పాటు చేసిన రైజ్ శిక్షణ కేంద్రంలో సోలార్ ఫోటోవాల్‌టిక్ టెక్నిషన్ శిక్షణ పొందిన 28 మంది మహిళలకు టూల్ కిట్‌లు, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం 50 మంది మహిళలకు తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైజ్ సెంటర్ ద్వారా మహిళలు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపాధిగా మార్చుకుని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ, సహాయక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అడుగులు వేయాలన్నారు. మహిళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమితం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గాలుగా మార్చుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యూనిట్లు ప్రారంభించాలన్నారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు కృషిచేస్తున్న వాసవ్య మహిళా మండలి గోకుల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థల ప్రతినిధులను అభినందిస్తున్నానన్నారు, మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ ట్యాంజోర్ పెయింటింగ్ శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన శ్రీమతి ప్రతిభను ప్రత్యేకంగా దార్శినీకత ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కీర్తి, గోకుల్ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ శ్రీమతి వడ్డీ సంతోషిలక్ష్మి, మహేష్, శ్రీమతి ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సహం అవసరం..

### అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించాలి..

### కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్‌కు ఊపు..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

విజయవాడ,

:క్రీడాకారులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయ క్రీడాకారులుగా రానించేందుకు కృషి చేయాలని వాటర్ స్పోర్ట్స్ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పర్యాటక రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. వాటర్ స్పోర్ట్స్‌లో యువతను ప్రోత్సహించేందుకు జిల్లా క్రీడా సంస్థ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్ వద్ద కృష్ణానదీలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ పోటీలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానదీ తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్ యువక్రీడాకారులలో నూతన ఉత్సహాన్ని నింపడంతో పాటు పర్యాటకులకు వినోదాన్ని అందించడం అభిందనీయమన్నారు. వినోదంతో కూడిన సాహస క్రీడాలపై యువతలో అశక్తి పెంచేందుకు వాటర్ స్పోర్ట్స్ ఎంతో దోహదపడుతాయన్నారు. జెట్ స్కీయింగ్, బనానా రైడ్స్, కయాకింగ్ వంటి వాటర్ స్పోర్ట్స్‌లో పాల్గొనడంతో పాటు పోటీలను విక్షించేందుకు సందర్శకులు భారీగా తరలిరావడం శుభపరిణామమన్నారు. చిరువ్యాపారస్తులకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందన్నారు. వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం ఇవ్వనుందని అయితే పర్యావరణ పరిరక్షణ, నదీ నీటి కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వాటర్ స్పోర్ట్స్ కార్యకలాపాలను ప్రవేశపెట్టి, ఈ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. శాప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. భరణి మాట్లాడుతూ క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నదీ తీర ప్రాంతాలలో జల క్రీడలు నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. జల క్రీడలలో రాష్ట్రాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. పోటీలలో 275 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని క్రీడా కోర్చులు మేనేజర్లు విజయవంతంగా పోటీలను నిర్వహించడంలో భాగస్వామం కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, కయాకింగ్ కనోయంగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్‌నాయుడు, చైర్మన్ ప్రదీప్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి కనకరావు, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కాకాని తరుణ్, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆధునిక యుగ తధాగధుడు మహాత్మా జ్యోతిరావు పూలే....

ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యంగా నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకి' కృషి చెయ్యాలని పూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేద్కర్ మనస్పూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారు భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశు వులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి 'మాలి' అనే పేరు వచ్చింది జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని కొన్ని కులాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మధ్యలో మాన్పించారు. అవి భాల్యవివాహపు రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించేరు. ఆ రోజుల్లో ఒక ఆధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారు. ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారు. పూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారు. ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు. మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్పూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు. శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు.



మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభంపట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు. అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు. పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ 'గులాంగిరి' అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ 'తృతీయ రత్న' అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. 'రైతు కోరడా' అనేది పూలే మరో గ్రంధం. "శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారని పూలే మహాశయుడు వివరించారు.

**'సత్యశోధక సమాజాన్ని'**

అనే సంస్థను స్థాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్వ, స్ఫూర్తిదాయక గ్రంధం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతావిలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యంశ్యము గా ఉంచాలని పులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'సామజిక సాధికారత దినొస్తవంగా' ప్రకటించి అధికారకంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు 'రాష్ట్రపిత'గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు 'మహాత్ముడని' తమ మనసుల్లో నిలుపుకున్నారు. మహనీయుడు పూలే గారి 200వ జయంతి సందర్బంగా స్మరిద్దాం.. సమాజహిత ఆశయ సాధనకు కృషి చేద్దాం.

**జై పూలే.. జైజై పూలే..**

**కుంటి ముత్తయ్య**

రిపోర్టర్

## ప్రేమజంట ఆత్మహత్య

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

పల్నాడు,

కొండవీడు కోటలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ ప్రేమ విహహాన్ని తల్లిదండ్రులు నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమజంట పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతీ, యువకుడు ప్రేమించుకోగా.. వారి ప్రేమను పెద్దలు నిరాకరించారు. యువతికి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. దీంతో ఆమె తీవ్రంగా మనస్తాపానికి గురైంది. పెళ్లి అయిన తర్వాత కూడా ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక... భర్తను వదిలేసి ప్రేమికుడి వద్దకు వచ్చేసిందా యువతి. ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నప్పటికీ పెద్దలు తమ వివాహాన్ని అంగీకరించరని భావించిన ప్రేమజంట కఠిన నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న కొండవీడు కోటకు వచ్చిన వీరిద్దరు.. అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వెంటనే గమనించిన స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోయారు. వీరిద్దరూ గుంటూరుకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ జంట మృతిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

## పోలీసుల కిరాతక చర్యలకు ఓ హెచ్చరిక

### తమిళనాడు మధురై కోర్టు తీర్పుపై సర్వత్రా చర్చ

### పోలీసులపై పనిభారం తగ్గించాలని సూచనలు

విజయవాడ,

ఆరేళ్ళ క్రితం తమిళనాడులో జరిగిన 'లాకప్ డెత్' కేసులో ట్రయల్ కోర్టు విచారణ ముగిసి తొమ్మిది మంది పోలీసులను ముద్దాయిలుగా ఖరారు చేస్తూ వారందరికీ మరణ శిక్ష విధించడం సంచలనం కలిగించింది. ఈ తీర్పుపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది. పోలీసుల అతిపై కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే స్టేషన్‌లో టార్చర్ పెట్టే వారికి ఈ కేసు ఓ హెచ్చరికగా సూచిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళితే...కరోనా సమయంలో సదరు లాక్‌డౌన్ నిబంధనల్ని అతిక్రమించారన్న కారణంతో చిరు వ్యాపారులైన తండ్రీకొడుకులను అరెస్ట్ చేశారు. వారిని ఆ రాత్రంతా చిత్రహింసలకు గురిచేయగా ప్రాణాలు కోల్పోయారు. కస్టడీ లోకి తీసుకున్న ఆరోగ్యవంతులైన ఇద్దరు పౌరులు ఒక్క రోజులోనే అనారోగ్యంతో మరణించడానికి పోలీసులు పెట్టిన చిత్రవధ ఏకైక కారణం అన్నది తేలిపోయింది. ఆ దుర్మార్గపు చర్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, ఆందోళన నింపగా మద్రాస్ హైకోర్టు సుమోటోగా కేసుని స్వీకరించి?సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఫలితంగా పోలీసుల నేరం నిరూపణ అయ్యింది. బాధాకరమైన విషయమేమిటంటే ఆ మృతులిద్దరూ కరోనా లాక్‌డౌన్ నిబంధనల్ని కూడా అతిక్రమించలేదని. అది కూడా తప్పుడు బనాయింపు అని. ఆ సంఘటనకి బాధ్యులైన 9 మంది పోలీసు అధికారులకూ నేడు కోర్టు మరణ శిక్ష విధించడం సరైన తీర్పు. ఇంకా పైకోర్టులో అప్పీళ్లు, న్యాయ ప్రక్రియలు పూర్తయ్యి అంతిమ తీర్పు రావడం ఎలాఉన్నా ప్రస్తుతానికి బాధిత కుటుంబాలకు ఊరట. అధికారాన్ని అడ్డుపెట్టుకుని,చేయగూడని పనులు చేసే అధికారులకు ఇది ఒక హెచ్చరిక. ఇదే సమయంలో దేశం పోలీసు సంస్కరణల దిశగా ఆలోచించాలి. వారు ఎదుర్కొంటున్న విపరీత పని ఒత్తిడి సమస్య, సిబ్బంది లేమి, దర్యాప్తు, శాంతి భద్రతలను వేర్వేరుగా నిర్వహించే యంత్రాంగం లాంటివి తీర్చుతూనే, తప్పుడు పనులు చేసే అధికారుల్ని వెంటనే కఠినంగా శిక్షించే ఏర్పాట్లు ఉండాలని అంటున్నారు. సమాజానికి అప్పుడే శాంతిభద్రతలకు భరోసా ఉంటుందని భావిస్తున్నారు.

## ఆటోలో యువకుడి మృతదేహం

### ఉరేసుకున్నట్లుగా రాడ్‌కు శవం

### తమ కొడుకును హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ

### అనుమానాస్పద మృతిగా పోలీసుల దర్యాప్తు

సూర్యాపేట,

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆటోలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో ఓ యువకుడు విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. మృతుడిని రత్నావత్ మణి భార్గవ్‌గా గుర్తించారు. మృతుడు ఆటోలో ఉన్న ఇనుప రాడ్డుకు వేళాడుతూ కనిపించాడు. ఈ ఘటనపై ప్రస్తుతం సోషల్ మీడియా, స్థానికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణి భార్గవ్‌కు ఎవరితోనైనా గొడవలు ఉన్నాయా? లేదా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించడానికి క్లూస్ టీమ్‌ను పోలీసులు రంగంలోకి దించినట్లు సమాచారం. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. మణి భార్గవ్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతను చివరిగా ఎవరితో మాట్లాడారు?, ఎవరితోనైనా ఛాటింగ్ చేశారా? అనే కాల్ డేటా రికార్డులను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. మణి భార్గవ్ మరణ వార్త విన్న అతని తండా, కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కొడుకుది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో కుట్ర ఉందని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారం

### ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు

### ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఏలూరు,

ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారంలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రవణ్ కుమార్ వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాజుతోపాటు మరో ఆరుగురు దేవస్థానం ఉద్యోగులను అరెస్ట్ చేశామని చెప్పారు. గురువారం ఏలూరులో డీఎస్పీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. నిందితుల వద్ద నుంచి నకిలీ టికెట్ల ప్రింటింగ్‌కు ఉపయోగించిన ల్యాప్‌ట్యాప్, ప్రింటర్, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది మార్చి రెండో వారంలో ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నకిలీ దర్శనం టికెట్ల విక్రయం బహిర్గతమైంది. ఆలయంలో స్కానింగ్ పాయింట్ వద్ద కొన్ని దర్శనం టికెట్లు స్కాన్ కాకపోవడంతో ఈ వ్యవహారం బట్టబయలు అయింది. ఈ వ్యవహారంలో దేవస్థానం ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం,




అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# మత్తు వీడండి.. నవజీవనం ప్రారంభించండి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**నల్గొండ జిజిహెచ్‌లో 'మత్తు విముక్తి' కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

**త్వరలో జిల్లాకు ప్రత్యేక డీ-అడిక్షన్ సెంటర్**

**కలెక్టర్ వెల్లడి**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**






మత్తు పదార్థాల బారిన పడిన వారికి మెరుగైన చికిత్స అందించి ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని మత్తు విముక్తి విభాగాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో మత్తు పదార్థాల బారిన పడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసిన మత్తు విముక్తి కేంద్రం ఇంచార్జ్ డాక్టర్‌తో మాట్లాడి, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, చికిత్స విధానం, కౌన్సెలింగ్, మందుల పంపిణీ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జ్ డాక్టర్ అనిల్ సమాధానమిస్తూ, రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కౌన్సెలింగ్‌తో పాటు, మెడికల్ చికిత్స అందిస్తూ వారిని శ్రద్ధగా చూసుకుంటున్నామని తెలిపారు. తదుపరి కలెక్టర్ అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. కత్తుల శేఖర్ అనే రోగితో మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారు? ఎందుకు మద్యం అలవాటు చేసుకున్నారు? అని అడిగి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే శాలీ లింగోటం గ్రామానికి చెందిన పరుష రాముడు తో మాట్లాడారు. తాను వ్యక్తిగత సమస్యల వల్ల మద్యానికి అలవాటు పడినట్లు చెప్పగా, అలాంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో త్వరలోనే ప్రత్యేక డీ-అడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మత్తు అలవాట్ల నుంచి బయటపడేందుకు ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సంపత్, డి.ఎస్.పి శివరాం రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ నేత నరసింహారావు, ఇంచార్జ్ డాక్టర్ జోష్ణ, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న టిఎన్జీవో నేతలు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11:**

మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతినీ పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, విశిష్ఠ అతిధులుగా బిసి సంక్షేమ శాఖ అధికారి భాగ్యవతి, టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు తదితర టీఎన్జీవో నేతలు పాల్గొని, మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు కేజియా రాణి, రాంకుమార్, తిరుపతి మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్ లు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**--- కోదాడ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు**




**అక్షరకలం కోదాడ**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. పూలే ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు సైదా బాబు, కొల్లా కోటిరెడ్డి ,అధికారులు మేనేజర్ రాబిన్, సీనియర్ అసిస్టెంట్ చలిగంటి రాజయ్య, పార వీరయ్య, షరీఫ్, శివ ఆర్పీలు పాల్గొన్నారు.




## సింగరేణి భూనిర్వాసిత యువతకు ఉపాధి కల్పన ఉట్టి హామీలేనా

**ఎస్సికెఎస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూల శ్రీనివాస్**

**కేకే 5 గనిపై ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల భిక్షాటన**

**మందమర్రి, ఏప్రిల్ 11 అక్షర కలం ప్రతినిధి:**

సింగరేణి ప్రభావిత ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాజకీయ నాయకులు మాదిరిగా సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలు ఉట్టి హామీలేనా అని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఏరియాలోని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు విధులు కల్పించాలని డిమాండ్ చేస్తూ, నిర్వహిస్తున్న పోరాటంలో భాగంగా 6వ రోజు ఏరియాలోని కేకే 5 గని పై భిక్షాటన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మనుగడ కోసం ఈ ప్రాంత ప్రజలు తమ విలువైన భూములను సైతం ఇచ్చి, వారి ఉపాధి కోల్పోయిన భూ నిర్వాసితులకు అండగా ఉంటామని చెప్పి, రాజకీయ నాయకులు ఇచ్చిన హామీ లాగా అవసరం తీరిన తర్వాత ఉద్యోగాలు కల్పించామని గొప్పగా చెప్పిన యాజమాన్యం, ఇప్పుడు 220 మంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలను ఊడగొట్టి, రోడ్డున పడేశారని ఆరోపించారు. ప్రైవేట్ సెక్యూరిటీలో అధిక భాగం భూ నిర్వాసితులు, సింగరేణి



కార్మికుల పిల్లలే కలరని తెలిపారు. రేపటి రోజున మరల సింగరేణి ప్రాంతంలోని ప్రజల వద్దకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం రావాల్సి వస్తే ఏమని హామీ ఇస్తారని ప్రశ్నించారు. జీవనోపాధి కల్పించే భూములు తీసుకొని, చిన్న ఉపాధి సైతం ఇచ్చినట్టే ఇచ్చి, మరల గుంజుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ఏరియా జిఎం మానవత దృక్పథం ఆలోచించి, యధావిధిగా 123 పోస్టులతో కొత్త టెండర్ పిలిచి, 220 కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో గెలిచినా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీ లు వాటి అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు ఇంత పెద్ద మొత్తంలో కాంట్రాక్టు కార్మికులు రోడ్డున పడితే స్పందించకపోవడం కార్మిక వర్గాన్ని మోసం చేయడమే అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఈ పోరాటానికి మద్దతుగా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

## 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం


**ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి**

**హైదరాబాద్,**

రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# సత్తా చాటుతున్న సందీప్ శర్మ

ఐపీఎల్ 2026లో ఉత్కంఠ మ్యాచ్ లు జరుగుతున్నాయి. కొంతమంది బ్యాటర్లు, మరికొంతమంది బౌలర్లు తమ సత్తా చాటుతూ అటు పరుగులు, ఇటు వికెట్లు కొల్లకొడుతున్నారు. ఈ క్రమంలో ఓ ప్లేయర్ మాత్రం తనమైన శైలిలో స్టార్ ప్లేయర్లకు వరుసగా షాక్ లు ఇస్తూ దూసుకెళ్తున్నాడు. ఈ 32 ఏళ్ల ప్లేయర్ వచ్చిన అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటూ కీలక మ్యాచ్ ల్లో వికెట్లు తీస్తూ సత్తా చాటుతున్నాడు. అయితే, ఈ ప్లేయర్ కు భారత జట్టు తరపున ఆడే అవకాశాలు చాలా తక్కువగా వచ్చాయి. కానీ, ఐపీఎల్ లో మాత్రం తన దూకుడు చూపిస్తూ స్టార్ ప్లేయర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఈ ప్లేయర్ ఎవరో అని ఆలోచిస్తున్నారా.. ఆయన పేరు సందీప్ శర్మ.సందీప్ వర్మ ఇప్పటి వరకు ఐపీఎల్ లో మూడు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా 140 మ్యాచ్ లు ఆడి 149 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ వికెట్లలో చాలా వరకు స్టార్ ప్లేయర్లవే ఉండడం గమనార్హం. వాళ్ల వికెట్లు తీయడం సందీప్ శర్మకు వెన్నతో పెట్టిన విద్యలా మారింది.సందీప్ శర్మ తీసిన పెద్ద పేర్లలో విరాట్ కోహ్లీ ముందున్నాడు. ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ పాలిట విలన్ లా మారాడు. ఆ తర్వాత లిస్ట్ లో రోహిత్ శర్మ, క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లుఉన్నారు. ఆ తర్వాత లిస్ట్ లో శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళు ఉన్నారు.విరాట్ కోహ్లీని 7 సార్లు పెవిలియన్ చేర్చిన సందీప్ శర్మ. ఆ తర్వాత రోహిత్ శర్మను 6సార్లు ఔట్ చేశాడు. ఇక క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లను నాలుగుసార్లు ఔట్ చేశాడు. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లను తలో మూడు సార్లు ఔట్ చేశాడు. అయితే, ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటంటే, సందీప్ శర్మ అత్యధికసార్లు ఔట్ చేసిన ఆటగాళ్లంతా టాప్ ఆర్డర్ లోనే ఉండడం గమనార్హం.





# ముంబై గూటికి వైభవ్ సూర్యవంశీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డు సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాడు. 15 ఏళ్ల ప్రాయంలోని జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ బౌలర్‌ను చీల్చి చెండాడిన ఈ యువ సంచలనంపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే రాజస్థాన్ రాయల్స్ కనుగొన్న ఈ విలువైన వజ్రాన్ని ముంబై ఇండియన్స్ తన్నుకుపోయే అవకాశం ఉందంటూ సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ముఖ్యంగా మాజీ సెలెక్టర్ జతిన్ పరాంజపే చేసిన ఓ పోస్ట్ ఈ ఊహాగానాలకు మరింత ఆజ్యం పోసింది. ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన రాత్రి జతిన్ పరాంజపే ఎక్స్ వేదికగా ఓ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


## సినిమా

CINEMA



# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెలి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం.





# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించనున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.



# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు.సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రతిభకు అండగా "ప్రభుత్వం"

## నల్గొండలో "ఇన్నోవేషన్ పంచాయత్" గ్రామీణ ఆవిష్కర్తలకు అండగా టీజీఐసీ








అక్షరకలం నల్లగొండ

గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ( టి జి ఐ సి ) నల్గొండలో 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. స్థానిక ఐటీ టవర్‌లో జరిగిన ఈ వేదిక, గ్రామీణ ఆవిష్కర్తలకు, హైదరాబాద్‌లోని స్టార్టప్ నిపుణులకు మధ్య ఒక బలమైన వారధిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ యాదాద్రి భువనగిరి సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన 60 మందికి పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, రైతులు, హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్ నుండి వచ్చిన 12 మంది నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ, కేవలం ఆలోచనలు ఉండటమే కాకుండా, వాటిని ఆచరణలోకి తెచ్చే స్పష్టత ఉండాలని ఆవిష్కర్తలకు సూచించారు. నల్గొండ ఒక విద్యా కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో, యువతకు నిరంతర తోడ్పాటు అందించేందుకు టీజీఐసీ తన కేంద్రాన్ని స్థానిక ఐటీ టవర్‌లో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. టీజీఐసీ సీఈఓ మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ జిల్లాల్లో ఆవిష్కరణల నాడి చాలా బలంగా ఉంది. సాంప్రదాయ జ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతతో కలిపి కొత్త పరిష్కారాలు వెతకడం అభినందనీయం. గ్రామీణ ఆవిష్కర్తలకు చేయూతనిస్తే అది రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తునే మార్చేస్తుంది. వ్యవసాయ రంగంలో కొత్త పరికరాల రూపకల్పన నుండి పర్యావరణహిత ఇంధన వనరుల వరకు ఎన్నో వైవిధ్యమైన ఆలోచనలను స్థానిక ఆవిష్కర్తలు ప్రదర్శించారు. హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే, తమ వద్దకే నిపుణులు వచ్చి సూచనలు అందించడం పట్ల అంకుర సంస్థల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఈ వికేంద్రీకరణ చర్యల వల్ల, మారుమూల ప్రాంతాల్లోని ఆవిష్కరణలు కూడా ప్రపంచ దృష్టిని ఆకర్షించే అవకాశం ఏర్పడింది. 2017లో తెలంగాణ ప్రభుత్వ ఐటీ శాఖ ద్వారా ప్రారంభించబడిన ఈ సంస్థ, రాష్ట్రవ్యాప్తంగా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తోంది.

# కొండమల్లేపల్లిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




అక్షరకలం దేవరకొండ

మండల కేంద్రంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి, యువనేత నేనావత్ అభిలాష్ నాయక్, జాతీయ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్ ఆదేశాల మేరకు గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, సర్పంచ్ సేవ నాయక్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలే దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల విద్య కోసం 58 పాఠశాలలను స్థాపించి, సమాజ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. 1873లో ఆయన స్థాపించిన 'సత్యశోధక సమాజం' అట్టడుగు వర్గాల వెలుగుకు బాటలు వేసిందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ యు ఐ నాయకులు గుండాల రాజేష్ యాదవ్, బాణావత్ అఖిల్ మరియు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ సమానత్వ స్వాప్నికుడు పూలే

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్



అక్షరకలం నల్లగొండ

సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాల, మహిళల, విముక్తి కోసం జీవితాంతం పోరాడిన సమ సమానత్వ స్వాప్నికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. అశోక్ కుమార్ కొనియాడారు. శనివారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పజ్జూరి స్వామి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యనే సమానత్వానికి ఆయుధంగా భావించి, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించిన తొలి సంస్కర్తలలో పూలే ప్రథముడు అని పేర్కొన్నారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప దార్శనికుడు అని కొని ఆడారు. సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేయడంతో పాటు విద్య లేకపోతే విముక్తి లేదు అనే ఆయన ఆలోచన నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం అన్నారు. విద్య లేని వాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేని వాడు అభివృద్ధికి దూరమవుతాడు అని నాడు పూలే చెప్పిన మాటలు నేటికీ మనందరికీ దిక్సూచి అన్నారు. కులం కన్నా మానవత్వం గొప్పదని, అక్షరం కన్నా గొప్ప ఆయుధం లేదని చాటిన సత్యశోధకుడు మహాత్మ పూలే అని ఆశయ సాధనే మన లక్ష్యం అన్నారు. పూలే బాటలో నడుస్తూ. విజ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు దువ్వ గీత, కే. ఎన్. కుమార్, పందుల సైదులు, న్యాయవాదులు మాలే వెంకట్ రెడ్డి, గిరి లింగయ్య గౌడ్, మంద నగేష్, బోనగిరి రవి, శ్రీనివాస చక్రవర్తి, బర్రె సైదులు, ఆవుల ప్రేమ్ సుందర్, బొమ్మరబోయిన వెంకన్న, సందే యాదయ్య, సయ్యద్ అఫ్రోజ్, పిట్ట సతీష్, కార్తీక్, ఎంవి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి

అక్షర కలం, చౌటుప్పల్

భారతీయ సమాజంలో పాతుకుపోయిన సాంఘిక దురాచారాలపై జీవితాంతం అవిశ్రాంత యుద్ధం చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి(ఆరో తేజ్), అన్నారు. శనివారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్రి లింగస్వామి మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న సతీసహాగమనం, బాల్యవివాహా వ్యవస్థ, కుల వ్యవస్థ లాంటి సామాజిక రుగ్మతలపై అవిశ్రాంత పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని ఆధిపత్య బ్రాహ్మణవాదంపై, దానికి బానిసలు అవుతున్న వారిపై అక్షర యుద్ధం చేసిన గొప్ప మహానుభావుడు అని ఆయన అన్నారు. చదివే దళిత బహుజనులు, స్త్రీల తలరాతలను మార్చుతుందని నమ్మి, దాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప ఆచరణశీలి ఆయన అని అన్నారు. తన జీవిత సహచరి సావిత్రిబాయి పూలే ను చదువు నేర్పించి, ఆమెను భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మలిచిన మహాత్ముడు ఆయన అని అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి కృషి చేశాడన్నారు. నేడు దళిత బహుజన, స్త్రీలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, హక్కులు ఆ మహనీయుల కృషి వల్లనే అనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, ఉప సర్పంచ్ నర్రి ఏట్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ నర్రి ఐలయ్య, సాయిలు, నరసింహ, మారయ్య, స్వామి, జనార్దన్, పి మహేష్, లింగస్వామి, నరసింహ, కృష్ణ, కిరణ్, వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రిస్క్రిప్షన్ లేకుండా "మందుల" విక్రయంపై కఠిన చర్యలు

## ఫార్మసీలకు కలెక్టర్ హెచ్చరిక

## క్లాక్ టవర్ సెంటర్‌లో 'ఆరోగ్య వారోత్సవం'

## మత్తు పదార్థాల నివారణపై భారీ ర్యాలీ

## మందుల నాణ్యత కోసం 'క్యూఆర్ కోడ్' వాడండి

## ప్రజలకు కలెక్టర్ సూచన

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తేనింగ్ దే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మందుల కొనుగోలు సమయంలో క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.






ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహ రావు. విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

# అనాఆరోగ్యం బారిన పడిన మహిళకు ఆర్థిక సహాయం

అక్షరకలం హుజూర్ నగర్

హుజూర్ నగర్ లోని అంబేద్కర్ కాలనీలో భారతి అను నిరుపేద మహిళ అనారోగ్య బారిన పడటంతో వారి పరిస్థితిని గమనించిన కే ఎస్ అర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందించడం జరిగింది. కూలి పని చేస్తూ బ్రతుకుతున్న భారతి పరిస్థితి చూసి చలించినా కే ఎస్ అర్ ఫౌండేషన్ ఆమె కు ఎప్పుడు అండదండగా ఉంటామని ఇంకా ఎక్కువ సహాయం అందిస్తామని కే ఎస్ అర్ ఫౌండేషన్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు కస్తాల దిల్, గోపాల దాస్ కిరణ్, పి. అశోక్ యాదవ్, షేక్ రహీం, గల్లా సైదులు, గణేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ అకాడమీ ని మూసివేయాలి..ఏబీవీపీ కొండమల్లెపల్లి శాఖ

అక్షరకలం దేవరకొండ

స్థానిక కొండమల్లేపల్లిలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా డాక్టర్స్ అకాడమీ పేరుతో ఉన్నటువంటి కళాశాలను వెంటనే మూసివేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నది. అనుమతి లేని కళాశాల ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ




సందర్భంగా మల్లెపల్లి నగర కార్యదర్శి దినేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి డాక్టర్స్ అకాడమీ ని వెంటనే మూసివేసి కళాశాల సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థులకు మోసపూరితమైనటువంటి చర్యలకు పాల్పడినందుకు విద్యార్థులు కట్టినటువంటి ఫీజులు వెంటనే తిరిగి చెల్లించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అనుమతి ఉన్నటువంటి కళాశాలలో మాత్రమే మీ పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అలీ, శ్రీను, సాయి, శివాజీ మొదలగువారు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి కృషి చేయాలి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం



సామాజిక విప్లవకారుడు ,సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఉత్సవాలు భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, వెంకా రెడ్డి లతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాలికలు, మహిళలు చదువుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి, సావిత్రి భాయి పూలే కు విద్యాభ్యాసం నేర్పించి, భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత మహాత్మా జ్యోతిరావు పూలే దని ఆయన అన్నారు. సావిత్రి భాయి పూలే బాలికలకు, మహిళలకు విద్యాభ్యాసం నేర్పించి, బాలికల కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు చేసారని ఆయన అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్ సౌకర్యం కల్పించిందని ఆయన అన్నారు. విద్యా విస్తరణ కోసం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్నివర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి, తహసిల్దార్ జగన్ మోహన్ ప్రసాద్,బి. సి కుల సంఘాల సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# బీబీనగర్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీబీనగర్ 132/33 కే వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో గల మహాత్మా జ్యోతిరావు ఫూలే మరియు సావిత్రిబాయి ఫూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు మంగ అశోక్, పాశం కవితా మహిపాల్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్ , బుర్ర సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు , పొట్ట శరత్ పాల్గొన్నారు.

# గూడూరు పాలకవర్గం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ లో శనివారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ , వార్డు సభ్యులు భాషబోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి , దంతూరి రాణి శ్రీనివాస్ , బింగి సంజయ్ కుమార్ , అంకర్ల శ్రీనివాస్ , గ్రామ పెద్దలు కసగోని సత్యం గౌడ్ , తొర్పునూరి మున్నా, బింగి రమేష్ , శివకోటి పూర్ణ చారి , అంకర్ల రమేష్ , అంకర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం లో ఫేస్ అథెంటికేషన్ ను అమలు చేయాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టీ. నాగిరెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి రైతు వేదిక లో ఉపాధి హామీ పథకం లో ఫేస్ అథెంటికేషన్ పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వంగపల్లి రైతు వేదిక పరిధిలోని ఆరు మండలాలు , మాస్ కుంట రైతు వేదిక పరిధిలోని ఆరు మండలాలు , చౌటుప్పల్ రైతు వేదిక పరిధిలోని ఐదు మండలాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ శిక్షణ లో జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్లు , టెక్నీకల్ అసిస్టెంట్లు , ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లు, అదనపు కార్యక్రమ అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న సిబ్బందికి ఎన్ ఎం ఎం ఎస్ మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు చేసే విధానం, ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియ, మరియు యాప్ వినియోగంపై, వర్కింగ్ మేట్స్ ను ఎంపిక చేసి ఈజీఎస్ లాగిన్ లో నమోదు చేయించడం, యుక్తదార యాప్ ద్వారా పనుల గుర్తింపు, ఈ వేసవి కాలంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీల ద్వారా గ్రామాల్లో పనులు చేయించడం అంశాల పై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ ఎన్ ఎం ఎం ఎస్ యాప్ వినియోగం ద్వారా పనులలో పారదర్శకత పెరుగుతుందని, హాజరు నమోదు ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. అందరు ఫీల్డ్ సిబ్బంది యాప్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ ఏపీడీ నవీన్ ,ఏపీఓ, ఈసీ, టీఏ లు పాల్గొన్నారు.



# జ్యోతిబాపూలే ఆశయ సాధనే "భావితరాలకు" స్ఫూర్తి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## నల్గొండలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే "ద్వి శతాబ్ది" ఉత్సవాలు

## ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి

## విద్యార్థులకు కలెక్టర్ పిలుపు

## సామాజిక విప్లవకారుడు పూలే బాటలో పయనిద్దాం

## క్లాక్ టవర్ వద్ద నివాళులర్పించిన ప్రముఖులు

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

సమానత్వం, సామాజిక న్యాయం, నాణ్యమైన విద్య కై కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే "ద్వి శతాబ్ది" ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఆహుతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇంకా సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఇందులో ఒకేసారి 2,600 పిల్లలు చదువుకోవచ్చని అన్నారు. అలాగే నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. ఈ పాఠశాలలో విద్యార్థులు ఇంటి వద్ద నుండి బస్సులో తీసుకువెళ్లే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద జిల్లాలో 12 మందికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అలాగే కులాంతర వివాహం చేసుకున్న 21 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహకారం అందించడం జరిగిందని చెప్పారు. అలాగే వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని, ప్రశ్నించే మనస్తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా శనివారం క్లాక్ టవర్ చౌరస్తానుండి నో డ్రగ్స్ క్యాంపెయిన్ కింద ర్యాలీ నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్త మాత్రమే కాదని, మహిళా చదువు కోసం పోరాటం చేసిన వ్యక్తిఅని ,సమాజంలో అందరూ సమానమని, సమానంగా ఉండాలని ఆలోచించారని మహిళా విద్యకై కృషి చేసిన మహనీయుడని, వారి జీవిత చరిత్రను విస్తృతంగా విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలకు పూర్వం సమాజంలో పాతుకుపోయిన కులవివక్షతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేశారని ,కుల వ్యవస్థ నిర్మూలనకు దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు. ఆ రోజుల్లో చదువుకునేందుకు అవకాశం కూడా లేని వారికి ప్రత్యేకించి మహిళలకు విద్యను అందించేందుకు జ్యోతిబాపూలే కృషి చేశారని, సమాజ చైతన్యానికి విద్యనే ముఖ్యమని భావించారని అన్నారు. ఎన్నో ఉద్యమాలు జరిగినప్పటికీ దేశంలో ఇంకా కుల వ్యవస్థ కొనసాగుతున్నదని, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రస్తుతం కేటాయిస్తున్న బడ్జెట్ సరిపోదని. అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ,అలాగే బిసి రిజర్వేషన్, మహిళల ఉపకోట కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మరగానినవీన్ గౌడ్, అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చెకిలం రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, కొండూరు సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, వెంకన్న గౌడ్, భాష్పాక హరి కిషన్, చొల్లేటి రమేష్ ,కేశబోయిన శేఖర్, మిర్యాల యాదగిరి, రాపోలు పరమే,ష్ చిక్కాల రాములు, కంది సూర్యనారాయణ, కే. శివ, కొంపల్లి బిక్షపతి, ముంతాజ్, కరుణాకర్ గౌడ్, వాసుదేవ వెంకట నరసయ్య, పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.









అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రభుత్వ పర్యవేక్షణ వైఫల్యమే ప్రమాదాలకు కారణం: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ధ్వజం

**అక్షర కలం : చిట్యాల**

తెలంగాణ రాష్ట్రంలోని రసాయన పరిశ్రమలు లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తూ, ప్రభుత్వ పర్యవేక్షణ లోకమే ఇటువంటి ప్రమాదాలకు కారణమని సిపిఐ జిల్లా కార్యదర్శి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తీవ్రంగా విమర్శించారు. చిట్యాల మండలం వెలిమినేడు సమీపంలోని నోష్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో శుక్రవారం చోటుచేసుకున్న అగ్ని ప్రమాద స్థలిని ఆయన శనివారం సందర్శించారు. ప్రమాద తీవ్రతను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ?పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇచ్చే సమయంలో చూపించే ఉత్సాహం, వాటి పర్యవేక్షణలో అధికారులు చూపించడం లేదని నెల్లికంటి సత్యం మండిపడ్డారు. కాలుష్య నియంత్రణ మండలి కార్మిక



శాఖ, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల ఉదాసీనత వల్లే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతమవుతున్నాయి ఆరోపించారు. రసాయన పరిశ్రమలు కనీస భద్రతా ఆడిట్‌లు నిర్వహించకుండా, రక్షణ పరికరాలు లేకుండా కార్మికులను మృత్యుముఖంలోకి నెడుతున్నాయి. అని అన్నారు. ?ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులు వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌లకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారుబి?ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి ఎండి అక్బర్, నాయకులు జిల్లా సత్యం, బుడిగే సైదులు, బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ్య తదితరులు పాల్గొన్నారు...

## పూలే ఆశయ సాధనే లక్ష్యంగా సాగాలి: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం**

సామాజిక విప్లవకారుడు, నవ సమాజ నిర్మాత మహాత్మా జ్యోతిరావ్ గోవింద్‌రావ్ పూలే జయంతి వేడుకలు నకిరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఉన్న పూలే చిత్రపటానికి ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే చేసిన పోరాటాలను, స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమానత్వంతో కూడిన సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. సామాజిక కార్యకర్తగా, సంఘ సంస్కర్తగా అణగారిన వర్గాల కోసం ఆయన వేసిన బాటలు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. స్త్రీ విద్యకు పూలే అందించిన సహకారం అజరామరమని, తన జీవిత భాగస్వామి అయిన సావిత్రీబాయి పూలేను విద్యావంతురాలిని చేసి, దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దళిత, బహుజన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి భారత సామాజిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని తెలిపారు. పూలే కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప సామాజిక శక్తి అని ఆయన ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటి సాధన దిశగా ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పూలేకు నివాళులు అర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు





**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన నెదునూరి బాల్ రెడ్డి కుమారుడు భగవంత రెడ్డి, గీతారాణి వివాహ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బీబీనగర్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాత్రోతు శివ చెల్లెలు వివాహానికి హాజరైన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దేవరుప్పుల పృథ్వీ రాజ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, బ్రాహ్మణ పల్లి సర్పంచ్ కొలను వాణి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సురకంటి సుధాకర్ రెడ్డి, జిక్కి నగేష్, భాస్కర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల అశోక్, నాయకులు సతీష్ గౌడ్, అమృతం శివ కుమార్, దేవరకొండ శ్రీనివాస్,పంజాల మహేష్ గౌడ్,ఆకుల సాయి కుమార్,గోరుకంటి శివకుమార్ వంగూరి పరాంకుశం,పొట్ట శ్రీనివాస్, యర్రంశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే 199వ జయంతి ఉత్సవాలు

**అక్షర కలం తిరుమలగిరి సాగర్**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవాలు అఖిలపక్షం మరియు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ – మహాత్మ జ్యోతిరావు పూలే : భారతీయ సామాజిక సంస్కర్త విద్యావేత్త కుల వ్యతిరేక ఉద్యమకారుడు స్త్రీ విద్య దళిత వర్గాల అభ్యున్నతికి కుల నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు అణగారిన కులాలకు ఆయన చేసిన సేవలు ఈ దేశ ప్రజలుమరువలేనివి. అని కొనియాడారు ఈ కార్యక్రమం లో నాదెండ్ల వెంకటరెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల అంజి మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్ తిరుపతమ్మ శ్రీను మాజీ



ఎతీజూం అధ్యక్షులు ఇరిగి రామయ్య చవ్వ నాసర్ రెడ్డి కటికర్ల మల్లయ్య ప్రేమిలా కొచ్చెరల్ల కోటేష్ జూపల్లి గోపి వల్లపు ఎల్లయ్య వార్డ్ మెంబర్ సత్రసాల వెంకటయ్య మధు పెదమాము సైదయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీ గురుకులంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ**

నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం నాడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని గురుకుల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పూలే 199వ జయంతి వేడుకల్లో ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏటిపి సంతోష్,సరిత ఉపాధ్యాయ బృందంతో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక సంస్కర్త , విద్యావేత్త ,కుల వ్యతిరేక ఉద్యమకారుడు , స్త్రీ విద్య , దళిత వర్గాల అభ్యున్నతికి కుల నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ,చదువుకు దూరమైన వర్గాలకు విద్యా హక్కును కల్పించడం కోసం పూలే చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. నాడు పూలే అందించిన విజ్ఞానం వలనే నేడు మనమందరం గౌరవప్రదమైన స్థితిలో ఉన్నాం అని ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఏటిపి సంతోష్,సరిత మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.....

- సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం....
- మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి...
- తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారు.....
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్..

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 11(అక్షర కలం):-**

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే



చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు. అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాపూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**



**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 11(అక్షర కలం):-**

యువతను మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించిఅభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

## బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 11 అక్షర కలం ప్రతినిధి:**



పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో శనివారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత బిసి కుల సంఘాల ఐక్యవేదిక పట్టణ నాయకులు బుర్ర ఆంజనేయులు గౌడ్ వహించగా, ముఖ్యఅతిథిగా వేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పూలే చిత్రపటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, ఎస్సి, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ ప్రజలు ఐక్యంగా ఏర్పడి, రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు మంకు రమేష్, గాజుల ప్రతాప్, బైరాజు శ్రీనివాస్, మండే భాస్కర్, బూడిద గడ్డం శంకర్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, బైర్నేని లక్ష్మణ్, బైరాజు శ్రీనివాస్, వడ్లకొండ రంజిత్ గౌడ్, మేడారం శ్రీనివాస్, సాదుల విద్యాసాగర్, వెల్డి ప్రభాకర్, కంది పప్పు శివప్రసాద్, రంగనాథ్, శిదురాల సతీష్, శైలేంద్ర సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం విఫలం

**అక్షరకలం కోదాడ**

కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు శనివారం తమ్మర వద్ద కోదాడ, ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఒక పక్కన కమిషన్ ఏజెంట్లు, దళారులు, మిల్లర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద



ఎత్తున నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా చేయడంతో ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, రైతులు కమతం రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్కపెల్లి శివార్లలో దొరికిన ఎస్బీఐ ఏటీఎం మిషన్..

దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు...



**అక్షర కలంరాజన్న సిరిసిల్ల జిల్లా::**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి జరిగిన ఏటీఎం చోరీ ఉదంతం కలకలం రేపింది. గుర్తుతెలియని దుండగులు ఎస్బీఐ (ాదీ×) ఏటీఎం మిషన్‌ను పెకలించి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే, నిందితులు మిషన్‌లోని నగదుతో కూడిన లాకర్‌ను మాయం చేసి, మిగిలిన మిషన్ బాడీని అక్కపెల్లి గ్రామ శివార్లలోని బుగ్గరాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రహదారి పక్కన పడేసి వెళ్లారు.స్థానికులు గమనించి సమాచారం అందించడంతో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, సీఐ వెంకటేష్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు, ఇతర ఆధారాలను పోలీసులు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

**మందమర్రి, ఏప్రిల్ 11 అక్షర కలం ప్రతినిధి:**

దేశానికి విజ్ఞాన దారులు వేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి నిజమైన నివాళులు అని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై, పూలే చిత్రపటానికి



పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. సామాజిక సమానత్వం, సామరస్యత కోసం కృషిచేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్టవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, ప్రజా ఆరోగ్య కార్మికుడు చిప్పకుర్తి రాజశేఖర్, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, బెక్కం ప్రసాద్, ఉప్పు రవీందర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, ఇంచార్జ్ టిఎంసి ఏ రఘురాం, ఇచ్చినూరి రవీందర్, గోలే అశోక చక్రవర్తి, ఎకుల సాయికుమార్, మున్సిపల్ అధికారులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మంచిర్యాల, ఏప్రిల్ 11 అక్షర కలం:**

జిల్లా కేంద్రంలోని ఆస్పరెంట్ అకాడమీ నందు జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. విద్యార్థులు సమాజంలో మహనీయుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈసీ మెంబర్ ఎండి మాతిన్ ఖాన్, నాయకులు నాగుల కిరణ్ బాబు, అడ్వకేట్ నటేశ్వర్, ముత్యం నిహార్ వర్మ, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, నాయకులు ఆయిల్లా లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మందమర్రి, ఏప్రిల్ 11 అక్షర కలం ప్రతినిధి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణల పితామహుడిగా నిలిచారని



తెలిపారు. 1827లో మహారాష్ట్రలో జన్మించిన పూలే, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన మహనీయుడిగా, తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా సమాజంలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారని తెలిపారు. కుల వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన పూలే, విద్యే విముక్తికి ఆయుధం అనే సిద్ధాంతంతో సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, వర్కింగ్ కోశాధికారి కడాలి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, పారుపల్లి శివరామకృష్ణ, ఎదులాపురం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్, ప్రచార కార్యదర్శి నర్సోజి, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, కార్యదర్శులు పెండ్యాల గౌతం, పోలు సంపత్, పోలు కుమార్, మడ పోయిన శంకర్, బోలు శ్రీనివాస్, చింతల రమేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

## కాంగ్రెస్ హయాంలో నిరుపేదల సొంతింటి కల సాకారం

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11:**

మంచిర్యాల నగరపాలక సంస్థ అభివృద్ధే ప్రధాన ధ్యేయమని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ తెలిపారు. మంచిర్యాల శుభ్రత, ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య – మహేష్ లతో కలిసి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా మేయర్ దర్శి మధుకర్ మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని వినియోగించుకుని, డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు, నాయకులకు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనులు నిర్వహించాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్లో ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులైన కామెర స్నిగ్ధ కిరణ్ కుమార్ ల ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ మహోత్సవానికి కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య – మహేష్ లతో కలిసి హాజరై, నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మధుకర్ మాట్లాడుతూ, ముందుగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు త్వరగా చేకూరుతున్నాయని తెలిపేందుకు పూర్తవుతున్న ఇందిరమ్మ గృహాలే నిదర్శనమని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అండదండలతో కార్పొరేషన్ మరింత అభివృద్ధి కోసం ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్లను లబ్ధిదారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ పుట్ట యశోద, 38వ డివిజన్ కార్పొరేట్ పుదరి విజయ రాణి, 39వ డివిజన్ కార్పొరేటర్ పుదరి సునీత – ప్రభాకర్, మాజీ మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ సల్ల మహేష్, మాజీ ఎంపిటిసి సభ్యుడు భూపతి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి తిరుపతి, నస్పూర్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అజయ్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధికారులు, సిబ్బంది, హౌసింగ్ బోర్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 19 వ శతాబ్దపు గొప్ప భారతీయ సామాజిక సంస్కర్త. ---

**అక్షర కలం / ఇల్లందు.**



సామాజిక విప్లవకారుడు, కుల వ్యతిరేక ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు యువత కృషి చేయాలని మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరు సత్యనారాయణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ శ్రేణులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సిలివేరు సత్యనారాయణ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్ నాయక్, ఇల్లందు మండల నాయకులు దేరంగుల పోశం మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాల క్రితం మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనం నిర్మూలనకు మహాత్మా జ్యోతిరావు పూలే పునాది వేశారని అన్నారు. నిమ్న కులాల ప్రజల హక్కుల కోసం పోరాడారని, వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళావర్గాల అభ్యున్నతికోసం, వారి చదువు కోసం మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. బాలికలకు, వెనుకబడిన తరగతుల వారికి విద్యను అందిస్తేనే సమాజంలో మార్పు మొదలవుతుందని, కుల,లింగ వివక్షకు తావు లేకుండా, విద్య, సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే మహాత్మా పూలే ఆలోచన విధానాన్నే స్ఫూర్తిగా తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. కుల వృత్తులకు సామాజిక గౌరవం ఆర్థిక గౌరవాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 10 ఏండ్ల తెలంగాణ స్వయం పాలనా ప్రక్రియ,పూలే వంటి మహనీయుల స్ఫూర్తితోనే కొనసాగిందని అన్నారు.సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్కుమార్, ఇల్లందు మండల నాయకులు మూడు హనుమా,ఇల్లందు పట్టణ మహిళ పట్టణ ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ,ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారపు రాజేష్, కాసాని ప్రసాద్ యాదవ్, ఎస్.కె చాంద్ పాషా, నీలం రాజశేఖర్, ఇమ్రాన్ పట్టణ నాయకులు, నూతనకి వీరభద్రం,ఎస్.కె పాషా, వాసు ధనాల, బజారు సత్యనారాయణ,బోడ లోకియా తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ పై 'ఆదివాసి' ప్రేమ...

## రాహుల్ కు ఆదివాసి వికాస రత్న బిరుదు

## మన్యానికి చేసిన సేవలకు గుర్తింపు

**అక్షర కలం / భద్రాచలం**




కొండకోనల్లో నివసించే గిరి బిడ్డలకు అయన అండదండగా ఉన్నారు. అక్షర జ్యోతులు వెలిగించారు.వారి సంస్కృతికి వారధిగా నిలిచారు. ఆచార,సంప్రదాయాలనుగౌరవించారు.'ధ్రువతార'గా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు వీరి సేవలనుగుర్తించారు. 'ఆదివాసీ వికాసరత్న' అంటూ అభినందించారు. ఓ ఐఏఎస్ ను ప్రేమగా గౌరవించుకున్నారు.ఆయనే భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**ఆదివాసి వికాసరత్న బిరుదు ప్రధానం**

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కు ఆదివాసి జేఏసీ తరపున ఆదివాసీ వికాసరత్న బిరుదును ప్రధానం చేశారు. భద్రాచలంలో శుక్రవారం ఆదివాసి జేఏసీ నిర్వహించిన గిరిజన ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం జరగగా,మంత్రి సీతక్క పాల్గొన్నారు. మంత్రి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో ఐటిడిఏ పిఓ రాహుల్ఈబిరుదునుస్వీకరించారు. అడవి బిడ్డల ఆత్మబంధువుగా,కొండ కోనల్లోనివసించేఆదివాసీలకష్టాలను తన కష్టాలుగా భావించిక్షేత్రస్థాయిలో పిఓ రాహుల్ చేసిన కృషి అనన్యం అని ఆదివాసి జేఏసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. గిరి ప్రాంతంలో అక్షర జ్యోతులు వెలిగించడంలో, ఆధునికవైద్యసౌకర్యాలుచేరవేయడంలో,వ్యవసాయ ప్రగతికి పీఓ చూపిన చొరవ అభినందనీయం అని పిఓను మంత్రితోపాటు పలువురు ఎమ్మెల్యేలుప్రత్యేకంగాఅభినందించారు. ఆదివాసీసంస్కృతి,సాంప్రదాయాలు మరియు విశిష్ట అస్తిత్వాన్ని కాపాడటంలో పీఓ ఒక రక్షణ కవచంలా నిలిచారని ప్రశంసల జల్లు కురిపించారు. మానవీయ కోణంలో పీఓ తీసుకున్న నిర్ణయాలు గిరిజన యువత భవిష్యత్ కుబంగారుబాటలువేశాయనిఅభిప్రాయపడ్డారు

**మన్యంలో పిఓ సేవలకు గుర్తింపు**

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.రాహుల్ గిరి బిడ్డల మన్ననలను పొందారు. ఆయన పరిపాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి బాటలో పడుతున్నాయి. విద్య, వైద్య, వ్యవసాయ అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే. గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల రక్షణకు పెద్దపీట వేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజనమ్యూజియం అందరి దృష్టి ఆకర్షిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు రాష్ట్ర గవర్నర్ కూడా ప్రత్యేకంగా కొనియాడటం జరిగింది. దీంతోపాటు ఇటీవల భద్రాచలంలో గిరిజన మార్ట్ ఏర్పాటు చేసి అటవీఫలాలుప్రజలకు అందేలా చేశారు.ప్రధానంగామహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించారు. ఇదిలా ఉంటే గిరిజన ఇలవేల్పులకు సంబంధించి ప్రత్యేకపుస్తకంతీసుకొచ్చారు.తరతరాల చరిత్రకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. భావితరాలకు ఎంతో ఉపయోగకరంగా ఈ పుస్తకం ఉంది. విద్యా వ్యాప్తికి ఎంత చేయాలో అంత చేశారు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరి బిడ్డలకు ఇంగ్లీషు సులభతరం చేశారు. ఉన్నత విద్యారంగ అభివృద్ధి కోసం పిల్లలకు ఆర్థిక ప్రోత్సాహకాలు, లాప్టాపుల బహుకరణ చేశారు. తరచూ విద్యాలయాలను సందర్శిస్తూ పిల్లలకు మార్గదర్శకంగా నిలిచారు. అందుకే గిరి బిడ్డలు ప్రగతి పదం వైపు ముందుకు సాగుతున్నారు. వారి తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లువెత్తుతోంది. రాహుల్ ఐఏఎస్ సృష్టించిన అద్భుతాలు గిరిజన లోకానికి ఆనందదాయకంగా మారింది. అందుకే ఆదివాసీలు రాహుల్ ఐఏఎస్ పట్ల ప్రత్యేక ప్రేమ ప్రదర్శిస్తున్నారు. ఆదివాసి వికాసరత్న అంటూ బిరుదుని అంకితం చేశారు. ఐటీడీఏ పీవో రాహుల్ కోయ భాషలో మాట్లాడటం వారిని అమిత ఆనందానికి గురి చేసిందని వారు అభిప్రాయపడ్డారు

# ఈ నెల పదమూడో వ తారీఖు న జరగబోవు మహాసభను జయప్రదం చేయండి

**అక్షర కలం / భద్రాచలం**

తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఈ,జెఎసి)భద్రాచలంపక్షాన. ఆంధ్రాలోకలపబడినఐదుగ్రామపంచాయతీలుకన్నాయిగూడెం,పిచికలపాడు,పురుషోత్తంపట్నం,గుండాల,ఎటపాక,సంబంధించిన గ్రామపంచాయతీలను తిరిగితెలంగాణ–భద్రాచలంలోవిలీనం చేయాలని ఈ నెల పదమూడో వ తేదీన సోమవారం జరగబోవు మహాసభకు సంబంధించిన గోడ ప్రతులను నేడు భద్రాచలం హరిత టూరిజం నందు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ అమర్నేని.రామారావు, కన్వీనర్ సంఘం.వెంకట పుల్లయ్య, మాట్లాడుతూ.పదమూడో వ తారీకు సోమవారం జరగబోవు మహాసభను మేధావులుమహానుభావులు,విద్యావేత్తలు, విద్యార్థి సంఘ నాయకులు అన్నికులసంఘాలు,గిరిజన ఆదివాసి సంఘనాయకులు,రాజకీయనాయకులు పుర ప్రముఖులతో పాటు ఐదు గ్రామపంచాయతీ సర్పంచులు అదేవిధంగాఅక్కడిప్రజలు,ఉద్యోగస్తులు అందరు కూడా ఇదే ఆహ్వానంగా భావించి పెద్ద సంఖ్యలో



హాజరై దానిని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీఎన్జీఎస్ ప్రెసిడెంట్ డెక్క.నరసింహారావు, సెక్రెటరీబాలకృష్ణ ,గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు కామేశ్వరరావు,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చల్లగుల్ల.నాగేశ్వరరావు,ఎల్ఐసి శ్రీనివాస్ మూర్తి గాంధీ, డాక్టర్,, కాంతారావు,ఐదు గ్రామపంచాయతీ సభ్యులు నక్క.వెంకన్న,సత్యం,వార్డు మెంబర్లు అశోక్,శాంతారావు, జగన్మోహన్రావు,దత్తాత్రేయ,రఘు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి ఐలయ్య

**అక్షర కలం: చౌటుప్పల్**

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి ఐలయ్య.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ మల్లారెడ్డిగూడెం గ్రామానికి ఈసారి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 32 లక్షల సిసి,రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.గతంలో కూడా మల్లారెడ్డిగూడెంలో 10 లక్షల సిసి,రోడ్ల నిర్మాణానికి నిధులు అందించి గ్రామానికి ఎంతో మేలు చేశారు అని అన్నారు.అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వివిధ సేవా కార్యక్రమాలు,అభివృద్ధి పనులను చేస్తున్నారని,ఎల్లప్పుడు ఆయన వెన్నంటే ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంకి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా యలమందల జగదీష్

## 20 నిరుపేదలకు కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకుల, 25కేజీల బియ్యం పంపిణీ

## పలుచోట్ల ఘనంగా యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం:ఆపదలో ఉన్న 20 నిరుపేద కుటుంబాల వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం పంపిణీ చేసి ఆ కుటుంబాలకు వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం నగర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర ప్రెసిడెంట్ గా యలమందల జగదీష్ నిలిచారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన పేద ప్రజలకు సహాయం చేయడం తన బాధ్యతగా యలమందల జగదీష్ నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వమని, మానవసేవే.. మాధవసేవ అన్నారు. ఈ సందర్భంగా కైకొండాయిగూడెం పేద ప్రజలు మాట్లాడుతూ.. వేసవికాలం కావడం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కులాలకతీతంగా మా పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం అందజేసి మా కుటుంబాలకు పెద్దన్నగా జగదీష్ అన్న నిలిచాడని ఆయన చేసిన మేలు మరచిపోమని, ఏదో ఒక రకంగా ఆయన రుణాన్ని తీర్చుకుంటామని కుటుంబ సభ్యుల సాక్షిగా హామీ ఇచ్చారు. మా కడుపులు నింపి మమ్ములను ఆదుకున్న జగదీష్ అన్న నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు దీవించారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, జగదీష్ అన్న యువసేన (వైజెఎస్), స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు, శాలువలతో జగదీష్ ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టుల మధ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో, దొడ్డి కొమరయ్య సినిమా కార్యాలయంలో, ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో, విద్యానగర్ కాలనీలో యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కైకొండాయిగూడెం గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు, స్నేహితులు, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11:**

సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశేష కృషి చేశారని తెలిపారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బిసి సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం



**మంచిర్యాల, ఏప్రిల్ 11 అక్షర కలం:**

ప్రముఖ సామాజిక సంస్కర్త, కుల వివక్ష వ్యతిరేక పోరాట యోధుడు మహాత్మా జ్యోతిబాపూలే సేవలు సమాజానికి చిరస్మరణీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబా పూలే విద్య, మహిళా సాధికారత, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, సత్యశోధక్ సమాజ్ ని స్థాపించి, కుల నిర్మూలన కోసం కృషి చేశారన్నారు. విద్య విశిష్టతను సామాజిక సంస్కరణల దిశగా కృషి చేసినందుకు గాను ఆయనకు మహాత్మా అనే బిరుదు లభించిందని తెలిపారు. మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారంటే అది పూలే కృషి అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళా సాధికారిత దిశగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తుందని అందుకు నిదర్శనమే చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మంత్రి రామన్న, బిజెపి కార్యాలయ కార్యదర్శి మల్లికార్జున్, బిజెపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్, జయరాం రావు, గోపతి రాజయ్య, అశోక్ వర్ధన్, బిద్దున మల్లేష్, రెడ్డిమల్ల అశోక్, చిరంజీవి, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

- మహనీయుడి సేవలు చిరస్మరణీయం
- సమానత్వ సమాజమే ఆయనకు నిజమైన నివాళి
- జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు

**అక్షర కలం / ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. శనివారం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**అక్షరమే ఆయుధంగా పోరాటం**

నాటి సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదిరించిన ధీశాలి పూలే అని ప్రశంసించారు. “విద్య అనేది కొందరి సొత్తు కాదు.. అది ప్రతి ఒక్కరి హక్కు” అని చాటిచెప్పడమే కాకుండా, తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది స్త్రీ విద్యకు పునాదులు వేశారని గుర్తుచేశారు. సమాజంలో సమూల మార్పుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



**సంక్షేమ పథకాల్లో బీసీలకు అగ్రతాంబూలం**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కృతనిశ్చయంతో శాస్త్రీయంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, ప్రతి గడపకూ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి

**అక్షర కలం/ కారేపల్లి:**



దేశంలో విద్యా ప్రాధాన్యతను గుర్తించి బడుగు బలహీన సామాజిక తరగతులకు విద్యను నేర్పించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర కొనియాడారు. సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని శనివారం స్థానిక హమాలీ అడ్డలో నిర్వహించడం జరిగింది. పూలే చిత్రపటానికి హమాలీ మేస్త్రి ఆరేల్లి శ్రీరాములు పూలమాలవేసి నారు. ఈ సందర్భంగా ఆరెల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన జయంతిలో కే నరేంద్ర మాట్లాడుతూ విద్య సమాజాన్ని మారుస్తుందని, సమాజంలో మార్పు రావాలంటే అధ్యయనం ఎంతో ముఖ్యమని అది అన్ని వర్గాలకు సామాజిక తరగతులకు అవసరమని బతుకుతెరువుతో పాటు నిమ్మన కులాలపై జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అర్థం చేసుకొనిటకు తిరిగి సామాజిక న్యాయం సాధించుటకు విద్య కీలకమని పురుషులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా విద్య అవసరమని తన ఇంటి నుంచే ఆ మార్పును మొదలుపెట్టి సావిత్రిబాయి పూలేను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహనీయుడు మహాత్మా అని నిజమైన సమానత్వాన్ని కోరుకున్న మనిషి అని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే కలలుగన్న సమానత్వం భారతదేశంలో ఇంకా స్థాపించబడలేదని అన్ని సామాజిక తరగతులకు వర్గాలకు సామాజిక న్యాయం అందరిని ద్రాక్షగా ఉందని సామాజిక న్యాయమే లక్ష్యంగా అది సాధించబడితేనే భారతదేశ అభివృద్ధి అని మహాత్మా జ్యోతిరావు పూలేని గురువుగా ఎంచుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించిన ప్రస్తుత మనువాద పాలకుల రాజ్యాంగాన్ని గౌరవించని పాలన కారణంగా సమాజాన్ని కులాలుగా మతాలుగా చీల్చి అధికారాన్ని సాధించడం కోసం నిలబెట్టుకోవడం కోసం పడుతున్న పాట్లు పేద ప్రజలకు విద్య అందరి ద్రాక్షగా కార్పోరేట్ మయం అయిందని విమర్శించారు. ఈ సామాజిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక వారోత్సవాలు నిర్వహిస్తున్నదని అందులో భాగంగా సిఐటియు ఇచ్చిన ఐక్యత పోరాటం నినాదం తో కార్మిక సమస్యలతో పాటుగా సామాజిక సమస్యలను తీసుకొని ముందుకు పోతున్నదని అందుకు ప్రజలంతా మహాత్మ జ్యోతిరావు పూలే చూపించిన బాటలో నడవాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమంలో హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు ముక్క సీతారాములు, సైదులు, బాబు, తురక సంపత్ కుమార్, తిరుపయ్య, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు

# బిఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 11 అక్షర కలం:**

బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఎస్పీ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్ అధ్యక్షతన పోచమ్మ గడ్డ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల వద్ద గల మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఈసందర్భంగా దాగం శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహాయోధుడని, విద్య ప్రాముఖ్యతను తెలిపిన మహాత్ముడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు బి సంతోష్, నాయకులు గోవింద్ రాజు, ఎండి షఫీ, గోలేటి నారాయణ లు పాల్గొన్నారు.

# సమానత్వానికి ప్రతిక మహాత్మ జ్యోతిరావు పూలే. ఏ ఎస్ పి శంకర్

సామాజిక విప్లవకారుడు, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహాత్మా జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ శంకర్ పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో కుల, వర్గ, లింగ అసమానతలను నిర్మూలించేందుకు పూలే గారు చేసిన పోరాటం అపూర్వమని కొనియాడారు. మహిళా విద్యకు పునాది వేసిన మహోన్నత నాయకుడిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకున్నారు. పూలే గారి ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ముఖ్యంగా యువత ఆయన స్ఫూర్తిని గ్రహించి సమానత్వం, న్యాయం, విద్యా ప్రాముఖ్యతలను జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి, వివక్షలకు తావులేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా పూలే గారి సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు.




# మత్తు పదార్థాలతో యువత జీవితం అంధకారం... అదనపు కలెక్టర్ నర్సింగరావు

**గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 11):-**

డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మత్తు పదార్థాలతో యువత జీవితం అంధకారం అవుతుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు పదార్థాల నియంత్రణ బలోపేత దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్వాల కృష్ణవేణి చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి వరకు ముఖ్య అతిథులు, వైద్యాధికారులు, విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో మత్తు ప్రభావితుల చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ సెంటర్ ను గద్వాల పురపాలక చైర్మన్ తుమ్మల జయలక్ష్మి, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పీ మొగులయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి మానసిక వైద్య నిపుణుల ద్వారా చికిత్స, కౌన్సిలింగ్ మరియు ఉచిత మందులు అందించబడతాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిర తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు తీవ్రమైన ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు తీసుకుని డ్రైవింగ్ చేయడం వలన జరిగే యాక్సిడెంట్లలో చాలామంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని, ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. యోగ, ధ్యానం, వ్యాయామం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో వచ్చే ఒత్తిడిని సరైన ప్రణాళికతో అధిగమించవచ్చని తాత్కాలిక ఉపశమనం కోసం మత్తు పదార్థాలవైపు మళ్లడం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. యువత ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకొని, కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ప్రేరణాత్మకంగా పిలుపునిచ్చారు. డీఎస్పీ మొగిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ దిశగా ఈగల్ టీమ్ నిరంతరం పనిచేస్తుందని తెలియజేశారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసై ఉంటే లేదా డ్రగ్స్ పంపిణీ జరుగుతున్నట్లు తెలిసినా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకి నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హేమలత, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వెంకట దాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వైస్ డాక్టర్ నాగేశ్వరరావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్లు శ్రీనివాసులు, మధు, వైద్య, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# మహాత్మ పూలే జయంతి ఘనంగా

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 (అక్షర కలం):

సమాజ సంస్కరణలకు దిక్సూచి అయిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పూలమాల వేసి మహనీయుడి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మ పూలే అని కొనియాడారు. కుల వివక్ష, అసమానతల నిర్మూలన కోసం



జీవితాంతం పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పూలే చేసిన సేవలు అపారమని తెలిపారు. మహిళలకు విద్య అందని కాలంలోనే, మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాల స్థాపించడం ద్వారా చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మహిళా విద్య, సమానత్వం, స్వాభిమానం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్రజాసేవలో నిమగ్నమైన పోలీసు శాఖ, మహాత్మ పూలే ఆశయాలకు అనుగుణంగా న్యాయం, సమానత్వ పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని ఎస్పీ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు -- ప్రజలకు సౌకర్యవంతమైన కొత్త విధానం: ఎస్పీ డి. జానకి, ఐపీఎస్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11.అక్షరకలం:

ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఈ కొత్త విధానం ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ విధానం ప్రకారం, బాధితులు ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు వారి నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో బాధితుడి వాంగ్మూలాన్ని పోలీసులే నమోదు చేసి, తిరిగి చదివి వినిపించి సంతకం తీసుకుని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా



ఉంటుందని ఎస్పీ తెలిపారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారని, అవసరమైతే ప్రత్యేక అధికారి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారని తెలిపారు. సంఘటన స్థలాన్ని రక్షిస్తూ సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుందని, ఆలస్యం తగ్గుతుందని, బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తొలగుతుందని ఎస్పీ వివరించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# గండీడ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు ఘనంగా

గండీడ్, ఏప్రిల్ 11. అక్షర కలం

: మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను మండల, గ్రామ పెద్దల సమక్షంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పూలే దంపతులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో నెలకొన్న బానిసత్వాన్ని రూపుమాపేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, అణగారిన వర్గాలకు విద్యా వెలుగు చూపిన మహనీయుడని కొనియాడారు.



అలాగే ఆనాటి సమాజంలో వ్యాప్తి చెందిన మూఢనమ్మకాలు, కన్యాశుల్కం, అంటరానితనం, బాల్య వివాహాలు, శిశు హత్యలు, దేవదాసి వ్యవస్థ వంటి దుష్ప్రవర్తనలను ఖండిస్తూ సమాజాన్ని మేల్కొలిపిన సంస్కర్తగా పూలేను అభివర్ణించారు. నేటి బడుగు బలహీన వర్గాల ఐక్యతకు ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండీడ్ గ్రామ ప్రథమ పౌరుడు ఆర్. భగవంతు రెడ్డి, ర్యాకం కేశవులు, బీజేపీ రాములు, జి. వెంకటయ్య, బి. ఆంజనేయులు, కె. వెంకటేష్, మల్కయ్య, రవీంద్ర, శ్రీనివాస్, శేఖర్, ఆర్. భాస్కర్ రెడ్డి, ఆనంద్, తిరుపతయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేష్, సాయి, మాజీ సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంఈఓ జనార్దన్, బీజేపీ గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ బీజేపీ అధ్యక్షుడు శంకర్ నాయక్, విశ్రాంత ఉపాధ్యాయులు జి. అంజలయ్య, బి. నర్సప్ప, ఆర్. భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మందమర్రి, ఏప్రిల్ 11 అక్షర కలం ప్రతినిధి:

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళా విద్య కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త అని జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి సునీత, తిరుమల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి....

## - మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.....

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....



మెదక్/ కొల్చారం ఏప్రిల్ 11(అక్షర కలం):-



పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతిలి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ , మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహానికి కలెక్టర్‌లి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగానిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలను తొలగించేందుకు పోరాటం చేసిన పూలే .. అదనపు కలెక్టర్ నర్సింగరావు





అక్షర కలం,గద్వాల (ఏప్రిల్ 11):-

సమాజంలోని అసమానతలను తొలగించేందుకు మహాత్మా జ్యోతిబాపూలే తన జీవితాంతం కృషి చేశారని అదనపు కలెక్టర్ నర్సింగరావు కొనియాడారు. శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద పూలే చిత్రపటానికి అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పూలే చిన్నతనం నుంచే చత్రపతి శివాజీ, జార్జి వాషింగ్టన్ మొదలగువారి జీవిత చరిత్రలను చదవడం వలన అతనిలో దేశభక్తి, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు అలవడ్డాయన్నారు. అప్పటి సమాజంలో నిమ్న కులాల ప్రజలు వెనకబడడానికి కారణం విద్య లేకపోవడమేనని భావించి పాఠశాలలు నెలకొల్పడమే కాక పూలే స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు చెప్పారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి అనే పుస్తకాన్ని పూలే రచించడం జరిగిందన్నారు. 1878వ సంవత్సరంలో పూణేలో సత్య శోధక సమాజాన్ని స్థాపించి స్త్రీ, పురుష లింగ వివక్షతను ఆయన తీవ్రంగా విమర్శించారని పేర్కొన్నారు. అంతకుముందు గద్వాల బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతల పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మందులు విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11:







వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సిఐ రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి - అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్ఎంఓ భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట

బెల్లంపల్లి, ఏప్రిల్ 11 అక్షర కలం:

ఏరియాలోని శాంతిఖని లాంగ్ వాల్ మైన్ ప్రాజెక్టును కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా శనివారం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ మాట్లాడుతూ, గనిలో అపారమైన బొగ్గు నిలువలు ఉన్నప్పటికి భూగర్భ పరిస్థితుల నేపథ్యంలో వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసి సీఎంఆర్, బోల్టర్ మైనర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సైతం గనిలో పనిచేయకపోవడం కేవలం అధికారుల లోపం కారణంగా ఒక బొగ్గు పెళ్ల సైతం బయటికి రాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపాన్ని కార్మికుల పైన నెట్టివేసి, కార్మికులపై నిందారోపణలు చేసి, అధికారులు తమ లాలుచి విఫల ప్రయత్నాల నుండి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గనిలో మ్యాన్ పవర్ తగ్గిస్తూ, కార్మికులను బదిలీలు చేస్తూ, క్రమంగా కాంట్రాక్టీకరణకు ప్రయత్నిస్తుందన్నారు. అనవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పొందడం వల్ల, యాంత్రికరణతో శాంతిఖని గనికి వైభవాన్ని తీసుకువచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, యాజమాన్యానికి, అధికారులకు చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా శాంతిఖని గని పై ఖచ్చితమైన దృష్టి పెట్టి భూగర్భంలో ఉన్న వేలాది కోట్ల రూపాయల బొగ్గు నిల్వలు వెలికి తీయడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు బొగ్గు నిల్వలు బయటికి తీయడానికి, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి, గని భవిష్యత్తు నిర్దేశించడానికి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలన్నారు. గనిలో సీఎంఆర్, బోల్టర్ మైనర్ లాంటి అత్యధిక మిషనరీ తీసుకువచ్చిన ఎటువంటి ఉపయోగం లేదని, వేలాది కోట్ల రూపాయల కార్మిక కష్టార్జితాన్ని ఖర్చు చేసిన అధికారులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గద్దెల నారాయణ, గడిపల్లి శంకర్, ఎస్ హరిబాబు, ఎస్ఎస్ పాండే, గైని తిరుపతి, బి కుమార్, ఎం గోపాల్, బి సత్యనారాయణ, మేకల నర్సింగ్ లు పాల్గొన్నారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## సమానత్వం, మహిళా విద్యకు మార్గదర్శి పూలే: టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, మహిళా విద్య కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కలగాలని ఆశించిన గొప్ప సంస్కర్తగా ఆయనను కొనియాడారు. మహిళల విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవల వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధి, భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలో డిగ్రీ, జూనియర్ కళాశాలల బాలికలకు హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని అన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రిబాయి పూలే సేవలను గుర్తుచేశారు. పూలే దంపతుల స్ఫూర్తితో యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలనిసూచించారు.ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జిల్లాలో బీసీ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం సి.ఎస్.ఆర్ నిధుల కింద రూ.35 లక్షలతో ట్రంక్ బాక్సులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అలాగే రూ.1.52 కోట్ల వ్యయంతో హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్-ఇన్-వన్ గైడ్స్ అందజేసినట్లు, గత సంవత్సరం పదవ తరగతిలో 99.5 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని బీసీ స్టడీ సర్కిల్స్ ద్వారా గ్రూప్స్, యూపీఎస్సీ పరీక్షలకు కోచింగ్‌తో పాటు అవసరమైన మెటీరియల్ అందించామని కలెక్టర్ తెలిపారు.బి సి ల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

కొండాపూర్ మండలం మల్కాపూర్ శివారులోని రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం యుకేజీ 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండాపూర్ మండల విద్యాశాఖ అధికారి దశరథ్ , రావూస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సీఈఓ శ్రీ నిధిన్ రావు పోల్సాని అకాడమిక్ అడ్వైజర్ డా. పార్థసారథి ఏ ఈ ఈ టీ టీమ్ నుండి శ్రీ ఎస్. విజయ్ కుమార్ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ వేడుకను రావూస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ సంగారెడ్డి జోనల్ కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ నిఖిల్ రంగరాజు నాయకత్వంలో, వైస్ ప్రిన్సిపల్ శ్వేత మరియు కోఆర్డినేటర్ శిరీష సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా యుకేజీ విద్యార్థులు తమ ప్రాథమిక విద్య పూర్తి చేసిన సందర్భంగా, 5వ తరగతి విద్యార్థులు ఉన్నత విద్యలోకి అడుగుపెట్టిన సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, నృత్యాలు ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ముఖ్య అతిథులు తమ ప్రసంగాల్లో పాఠశాల విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రశంసలు కురిపిస్తూ, భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుక విద్యార్థులు, తల్లిదండ్రులకు చిరస్మరణీయంగా నిలిచింది.

## పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### అమ్మ అనుగ్రహం తో అన్నింటా శుభం చేకూరాలి

### వెల్కటూర్ చుట్టూ అద్భుతమైన రోడ్లు అన్ని విధాలుగా అభివృద్ధి

### సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామం లో పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 11:



సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామం లో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు వెల్కటూర్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసామని, గ్రామానికి ఇరువైపుల డబుల్ రోడ్లు చేసుకున్నామని చెప్పారు.. పెద్దమ్మ తల్లి అనుగ్రహం తో ప్రజలంతా సుభిక్షంగాఉండాలనిఆకాంక్షిచారు.పెద్దమ్మ దేవాలయానికి కూడా నా సహకారం అందించానని గుర్తు చేశారు.భవిష్యత్ లో గ్రామాన్ని ఇంకా మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బి ఆర్ఎస్ నాయకులు, బి ఆర్ఎస్వి నాయకులు ప్రజా ప్రతినిధులు, వెల్కటూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ మహా మండల పూజ



అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 11:

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్ట నిర్వహించి మహా మండల పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం అధ్యక్షుడు ఆసర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ కుల బాంధవులకు ప్రతి ఒక్కరికి శనార్థులు తెలియజేశారు. నా చేతుల మీదిగా ఈ పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.యాదవ కుల బంధువులు అందరూ కలిసి మెలిసి ఇలాగే ఉండాలని అన్నారు.అనంతరం యాదవ కుటుంబంలో ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలు పొందిన వారికి శాలువాలతో కొంతమందిని సత్కరించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ మన యాదవ జాతికి వన్నె తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు వారి పిల్లలను చదివించి ఉన్నత పదవులు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల బంధువులందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రతి గ్రామంలో మూడవ కన్ను తప్పనిసరి

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 11



రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులతో సి.సి.టి.వి అవగాహనసదస్సునిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ హాజరైప్రసంగించారు.ఈ సందర్భంగా అదనపు డిసిపి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్ చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యంగా గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో తప్పనిసరిగా సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సి.సి.టి.వి కెమెరాలు ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, ఒకవేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని పేర్కొన్నారు.

## హనుమాన్ సర్వ జగత్ రక్షకుడు

### హనుమాన్ మాలధారణ స్వాములతో కలసి భిక్షా కార్యక్రమం



### పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 11:

హనుమాన్ మాలధారణ ప్రారంభం అయిన నేపథ్యంలో సిద్దిపేటలో రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో జరిగిన హనుమాన్ మాలధారణ స్వాముల భిక్షా కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని వెండిఆభరణాలుసమర్పించారు.హనుమాన్ సర్వ జగత్ రక్షకుడన్నారు. స్వాముల దీక్ష ఫలించి సంకల్పాలు నెరవేరాలని ఆకాంక్షంచారు. హనుమాన్ స్వామి అనుగ్రహంతో అన్నింటా శుభం కలగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములతో కలసి భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ జాగృతిసేన ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, ఏప్రిల్,11)



నారాయణ పేట జిల్లా బీసీ ప్రభుత్వ బాయ్స్ హాస్టల్ లో బీసీ జాగృతి సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యం లో నిర్వహించిన మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త కుల వివక్ష , అంటరానితనం , మరియు దళిత ,బడుగు బలహీనత వర్గాల అభ్యున్నతకై ఆయన చేసిన కృషి చిరస్మరమైనది.ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. బీసీ స్టూడెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్య వల్లనే వ్యవస్థ మారుతుంది.అని అమ్మాయిలు కూడా సమాజం లో తక్కువ కాదని మూఢనమ్మకాలను మార్చేందుకు తన భార్య అయిన సావిత్రిబాయి ని చదివించి ఆమెతో మహిళలకు పాఠాలు చెప్పించి మహిళల కోసం పాఠశాలలు ఏర్పాటుచేసి, అనాథలైన బాలికలను తమ సొంత బిడ్డలుగా భావించి విద్యా నేర్పిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. ముఖ్యఅతిథిగా ఉద్యమకారుడు మడివాల కృష్ణ, పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ , సురేష్, అంజి, నర్సింమ, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడు మృతి ;

- ధన్వాడ ఎస్సై, వెంకటేష్ గౌడ్;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, సయ్యద్, ఏప్రిల్, 11)

ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కిష్టాపురం గ్రామంలో పాముకాటుతో బాలుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కిష్టాపురం గ్రామానికి చెందిన కొమ్ము బాలరాజ్ కొమ్ము బాలమని వృతి రీత్యా కూలీ వీరికి ఒక్క ఆడపిల్ల, ముగ్గురు మగ సంతానం కాగా రెండవ అబ్బాయి కొమ్ము అక్షయ్ కుమార్ (8) మూడవ తరగతి స్థానిక పాఠశాలలో చదువుతున్నాడు.ఈ నెల 7వ తేదీన మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఇంటికి చేరుకున్నాడు మంచినీళ్లు త్రాగేందుకు వెళ్లగా గుర్తుతెలియని పాము ఎడమ పాదం పై కాటువేయగా మెరుగైన వైద్యం కోసం మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అట్టి పాముకాటుకు చికిత్స పొందుతూ ఈ నెల 10న శుక్రవారం మధ్యానం చనిపోయాడని వైద్యులు నిర్ధారించారణి తండ్రి బలరాజ్ చెప్పారు.కొడుకు అక్షయ్ మృతి పట్ల ఎలాంటి అనుమానాలు లేవని ధన్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని , పోస్టుమార్టం తర్వాత బాలుడి మృతదేహాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు.

## మరికల్ మండల కేంద్రంలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలె జయంతి



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, సయ్యద్, ఏప్రిల్ 11)

మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి స్థానిక మరికల్ ఎస్సి కమ్యూనిటీ హాల్ దగ్గర శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గూప నర్సిములు, వార్డు సభ్యులు సీమ నర్సింహా, అఖిలపక్ష నాయకులు జోగు రామస్వామి,కొండేటి తిరుమలప్ప,సీమ బాలకృష్ణ,గండి బాలరాజ్,సీమ మాసన్న, సీమ శివకుమార్, సీమ గోపాల్,గడ్డమిది చెన్నయ్య,సీమ శ్రీనివాసులు,గూప చిన్న కుర్మయ్య,సీమ కతలప్ప,సీమ ఆనంద్,గూప బాలప్ప,కుర్మయ్య,రాఘవేంద్ర,కొండయ్య,గో వర్ధన్,ఆంజనేయులు,బాబు, జోగు కృష్ణ, నర్సింహా నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ సమానత్వంతో ముందుకు..

హైదరాబాద్ : ఏప్రిల్ 11,( అక్షర కలం న్యూస్ ):

మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనతో స్వేచ్ఛ సమానత్వంతో ముందుకు సాగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జగిత్యాల కలెక్టర్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం దేశంలో పుట్టిన మహనీయుల మాసమని మంత్రి అడ్లూరి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచన ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని మంత్రి అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పులు తీసుకురావాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు.అనగారిన వర్గాల సమానత్వం కోసం జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేనివని మంత్రి అడ్లూరి అన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి సూచించారు.జగిత్యాల జిల్లాలో అన్ని వర్గాల యువత కోసం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి అన్ని వర్గాలకు యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ పూలే ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. జగిత్యాల జిల్లాను విద్య హాబ్ గా మారుస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఇంటి నుంచి ప్రారంభించిన మహిళా సాధికారత నేడు 33 శాతం రిజర్వేషన్లు వరకు వచ్చిందని కలెక్టర్ అన్నారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లత పాటు జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955